ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 15.05.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుండి ఆరు రోజుల పాటు యూఏఈ, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే, ఇటలీ దేశాలలో పర్యటిస్తారు.
2. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తిలో పలు కీలక వైమానిక, రక్షణ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు.
3. ఉత్తరప్రదేశ్‌లో గత 36 గంటల్లో కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలులు, పిడుగుల కారణంగా 111 మంది మరణించగా, 200 మంది గాయపడ్డారు.
4. ధర్మశాలలో నిన్న రాత్రి జరిగిన ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ పై, ముంబై ఇండియన్స్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

## PM - UAE VISIT

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నుండి ఆరు రోజుల పాటు యూఏఈ, నెదర్లాండ్స్, స్వీడన్, నార్వే, ఇటలీ దేశాలలో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా మొదట యూఏఈ చేరుకుని, అధ్యక్షుడు షేక్ మహమ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో కీలక చర్చలు జరుపుతారు. ఇరు దేశాల మధ్య ఇంధన భద్రత ప్రధానాంశంగా ఉండనుంది. భారత్ అవసరాలకు కావాల్సిన 11 శాతం ముడి చమురును, 40 శాతం ఎల్‌పీజీని యూఏఈ అందిస్తోంది. ప్రస్తుతం యూఏఈ నుండి అత్యధికంగా ఎల్ఎన్‌జీ కొనుగోలు చేసే దేశంగా భారత్ నిలిచింది. అబుదాబిలోని చమురు క్షేత్రాలలో భారతీయ కంపెనీలు పెట్టుబడులు పెట్టడం విశేషం. పునరుత్పాదక ఇంధనం, పెట్టుబడులు, సాంకేతిక రంగాలలో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పటిష్టం చేయడం

ఈ పర్యటన ప్రధాన లక్ష్యం. ప్రాంతీయ సవాళ్ల నేపథ్యంలో మోదీ యూఏఈ పర్యటన ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయనుంది.

NSD

**PM-UAE & EUROPE VISIT**

అబుదాబి పర్యటన అనంతరం ప్రధానమంత్రి నెదర్లాండ్స్ చేరుకుంటారు. 2017 పర్యటన తర్వాత ప్రధానమంత్రి నెదర్లాండ్స్‌లో పర్యటించడం ఇది రెండోసారి. ఈ పర్యటనలో భాగంగా మోదీ కింగ్ విల్లెం-అలెగ్జాండర్, క్వీన్ మాక్సిమాలను కలుసుకుంటారని విదేశీ వ్యవహారాల ముఖ్య కార్యదర్శి సిబీ జార్జ్ తెలిపారు.

ఆ తర్వాత నరేంద్రమోదీ ఆదివారం స్వీడన్‌లోని గోథెన్‌బర్గ్‌కు వెళ్ళి స్వీడన్ ప్రధాని ఉల్ఫ్ క్రిస్టర్‌సన్‌తో ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. వాణిజ్యం, AI, అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలు, ప్రజా సంబంధాల రంగాలలో సహకారాన్ని పెంపొందించుకోవడానికి కొత్త మార్గాలను అన్వేషిస్తారు.

అనంతరం, 3వ భారత్-నార్డిక్ సమ్మిట్ ద్వైపాక్షిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ప్రధానమంత్రి సోమవారం నార్వే చేరుకుంటారు. మోదీకి ఇది తొలి నార్వే పర్యటన కాగా, 43 ఏళ్ల తర్వాత భారత ప్రధాని ఒకరు నార్వేలో పర్యటించడం ఇదే మొదటిసారి.

పర్యటన చివరి దశలో, ప్రధానమంత్రి మంగళవారం ఇటలీలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో మోదీ - ఇటలీ అధ్యక్షుడు సెర్గియో మట్టరెల్లాను కలుసుకుని, ప్రధాని జార్జియా మెలోనితో చర్చలు జరుపుతారు. అలాగే, ఎఫ్ఏఓ ప్రధాన కార్యాలయాన్ని కూడా మోదీ సందర్శిస్తారు. 1945 నుండి భారత్ ఈ సంస్థలో వ్యవస్థాపక సభ్య దేశంగా ఉంది.

**NSD**

**RAJNATH SINGH - AP**

రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సత్యసాయి జిల్లా, పుట్టపర్తిలో పలు కీలక వైమానిక, రక్షణ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు. ఏరోనాటికల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీకి చెందిన ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటిగ్రేషన్, ఫ్లైట్ టెస్టింగ్ సెంటర్‌కు ఆయన శంకుస్థాపన చేస్తారు. విమానాల ఏకీకరణ, పరీక్షలు, ధృవీకరణ కోసం ఉద్దేశించిన ఈ కేంద్రం, అత్యాధునిక మధ్యశ్రేణి యుద్ధ విమానాల (AMCA) ప్రాజెక్టును వేగవంతం చేస్తుంది. దీంతో పాటు అనకాపల్లి జిల్లా టి. సిరసపల్లిలో భారత్ డైనమిక్స్ లిమిటెడ్ నిర్మించనున్న నూతన నావల్ సిస్టమ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సదుపాయానికి కూడా మంత్రి శంకుస్థాపన చేస్తారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రభృతులు పాల్గొంటారు.

**NSD**

**ఇంటర్**

ఈరోజు తెలంగాణ ఇంటర్ మొదటి సంవత్సరం మ్యాథమెటిక్స్ పేపర్ – 1ఏ, బోటని పేపర్ -1, పొలిటికల్ సైన్స్ పేపర్ – 1, పరీక్షకు సెట్-ఎ ప్రశ్నపత్రాన్ని బోర్డు ఖరారు చేసిందని టీజీబీఐఈ కార్యదర్శి తెలిపారు. పరీక్ష సాఫీగా జరిగేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకున్నారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

డెస్క్

**PRADHAN-NEET MEETING**

వచ్చే నీట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నిన్న సాయంత్రం తన నివాసంలో ఒక ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ పరీక్షను ఎటువంటి ఆటంకాలు లేకుండా, సమర్థవంతంగా నిర్వహించడానికి తీసుకోవాల్సిన వివిధ చర్యలపై సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ఈ కీలక భేటీలో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి, పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్, సీబీఎస్ఈ ఛైర్మన్, కేంద్రీయ విద్యాలయ, నవోదయ విద్యాలయ సమితి కమిషనర్లు, తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రత, పారదర్శకత, విద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాలపై మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**NSD**

## BRICS FM MEETING

న్యూఢిల్లీలో జరుగుతున్న బ్రిక్స్ విదేశాంగ మంత్రుల సమావేశం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభ్య దేశాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. ఈ ఏడాది భారత అధ్యక్షతన బ్రిక్స్ కూటమి బహుపాక్షికతను బలోపేతం చేయడానికి, సుస్థిర అభివృద్ధిని ప్రోత్సహించడానికి, గ్లోబల్ సౌత్ దేశాల ఆకాంక్షలకు మద్దతుగా నిలవడానికి కృషి చేస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ మాట్లాడుతూ... ప్రస్తుత ప్రపంచ సవాళ్ల దృష్ట్యా శాంతి, భద్రతలకు ప్రాధాన్యత ఇవ్వాలని, చర్చలు, దౌత్యం ద్వారానే వివాదాలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదంపై పోరు, ఇంధనం, ఆహార భద్రతపై పరస్పర సహకారం అవసరమని చెప్పారు. ఈ చర్చల్లో బ్రెజిల్, రష్యా, ఇరాన్, ఇండోనేషియా వంటి పలు దేశాల విదేశాంగ మంత్రులు పాల్గొన్నారు.

బైట్ ... జై శంకర్

**NSD**

## GOLD - IMPORT

రత్నాలు, ఆభరణాల ఎగుమతిదారులకు ఊరటనిచ్చే 'అడ్వాన్స్ ఆథరైజేషన్ స్కీమ్' (AAS) కింద దిగుమతి చేసుకునే బంగారంపై ప్రభుత్వం పరిమితిని విధించింది. ఈ పథకం కింద ఎగుమతిదారులు ముడి పదార్థాలను సుంకం లేకుండా దిగుమతి చేసుకోవడానికి అనుమతి ఉండగా, ఇకపై గరిష్టంగా 100 కిలోల బంగారాన్ని మాత్రమే దిగుమతి చేసుకోవాలని విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్ స్పష్టం చేసింది. ఈ మేరకు DGFT ఒక నోటీసును జారీ చేస్తూ, బంగారం దిగుమతి కోసం జారీ చేసే అడ్వాన్స్ ఆథరైజేషన్ అనుమతులు 100 కిలోల పరిమితికి లోబడి ఉంటాయని వెల్లడించింది. దేశీయ మార్కెట్ క్రమబద్ధీకరణ, దిగుమతుల నియంత్రణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకోవడంతో  ఎగుమతిదారులు తమ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకోవాల్సి ఉంటుంది.

**NSD**

## UP WEATHER DEATHS

ఉత్తరప్రదేశ్‌లో గత 36 గంటల్లో కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలులు, పిడుగుల కారణంగా 111 మంది మరణించగా, మరో 200 మంది గాయపడ్డారు. గంటకు 100 కిలో మీటర్ల వేగంతో వీచిన గాలుల వల్ల చెట్లు నేలకూలి, విద్యుత్ స్తంభాలు విరిగిపడి జనజీవనం అతలాకుతలమైంది. భారీ వర్షం, వడగండ్ల వాన వల్ల పంటలకు కూడా తీవ్ర నష్టం వాటిల్లింది. పట్టాలపై చెట్లు పడటంతో పాట్నా రాజధాని ఎక్స్ ప్రెస్‌తో సహా పలు రైళ్లు నిలిచిపోయాయి. ప్రయాగ్‌రాజ్, భదోహీ, మీర్జాపూర్, ఫతేపూర్, వారణాసి జిల్లాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తక్షణమే క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు అందించే పరిహారం వివరాలను ప్రతి మూడు గంటలకోసారి అప్‌డేట్ చేయాలని స్పష్టం చేశారు.

**NSD**

**IPL**

ధర్మశాలలోని హిమాచల్ ప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ స్టేడియంలో నిన్న రాత్రి జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ పై, ముంబై ఇండియన్స్ 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 200 పరుగులు చేసింది. అనంతరం 201 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ముంబై ఇండియన్స్ 4 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. ముంబై బ్యాటర్ తిలక్ వర్మ కేవలం 33 బంతుల్లోనే 75 పరుగులు చేసి అజేయంగా నిలిచి జట్టును గెలిపించాడు. అద్భుత ప్రదర్శన చేసిన తిలక్ వర్మకు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు లభించింది.

**NSD**

**SHUKLA MP-II 15.05.2026**

**PM - UAE VISIT**

Prime Minister Narendra Modi will embark on a six day visit to UAE, Netherlands, Sweden, Norway, and Italy today. On the first leg of his five nation visit, Mr Modi will reach UAE today, where he will meet the President Sheikh Mohamed bin Zayed Al Nahyan. The two leaders will exchange views on bilateral issues, in particular energy cooperation, as

well as regional and international issues of mutual interest. They will also discuss ways to advance the bilateral Comprehensive Strategic Partnership underpinned by strong political, cultural, economic and people-to-people links. Energy security is expected to remain a central theme of the engagement.

Briefing media prior to the visit, Additional Secretary (West) in the Ministry of External Affairs, Aseem Mahajan, said energy remains a key pillar of the relationship. He noted that the UAE was India’s fourth-largest source of crude oil last year, meeting around 11 percent of India’s requirement. He added that Indian firms have secured long-term LNG contracts with Abu Dhabi National Oil Company Gas, totalling about 4.5 million metric tonnes per annum. According to him, India is now the largest buyer of LNG from the UAE.

The UAE also supplies nearly 40 percent of India’s liquefied petroleum gas imports and remains a significant destination for Indian petroleum exports. On the investment front, Indian companies have made upstream investments in UAE oil assets, including stakes in the Lower Zakum field and Abu Dhabi onshore blocks, marking a growing energy partnership. Both countries are also cooperating on strategic petroleum reserves, renewable energy projects, and potential electricity grid interconnection. The UAE is additionally a founding member of the Global Biofuels Alliance, reflecting widening cooperation in clean energy transition. Our correspondent has filed this report:

On the occasion of the Prime Minister’s eighth visit to the Emirates, Indian Ambassador to the UAE, Deepak Mittal, said the visit of the Prime Minister is highly opportune, coming at a time when the region is witnessing unprecedented developments and challenges.

**(Byte Indian Ambassador)**

The visit is expected to further strengthen the India-UAE comprehensive strategic partnership, focusing on energy security, investment flows, and emerging technologies. It also comes at a time when both countries are looking to deepen coordination on regional stability and long-term economic cooperation.

**CB/VINOD KUMAR/DUBAI/MAIL/0400**

**SHUKLA** **MP-I** **15.05.2026**

**RAJNATH SINGH - AP**

Defence Minister Rajnath Singh will attend the foundation stone laying or grounding ceremonies of several aerospace and defence projects at Puttaparthi, Sri Satya Sai District, Andhra Pradesh, today. Ministry of Defence said that the foundation stone will be laid for an Aircraft Integration and Flight Testing Centre of the Aeronautical Development Agency. This facility for aircraft integration, testing, validation and certification would accelerate the development of the Advanced Medium Combat Aircraft programme. Mr Singh will also lay the foundation stone for a new state-of-the-art Naval Systems Manufacturing Facility of Bharat Dynamics Limited at T. Sirasapalli village in Anakapalli district. Andhra Pradesh Chief Minister N Chandra Babu Naidu will also attend the event.

**CB/AKSHIT/RISHU/0453**

**SHUKLA MP-I 15.05.2026**

**BRICS FM MEETING**

Prime Minister Narendra Modi has said that under India's Chairmanship this year, BRICS will work together to strengthen multilateralism, promote sustainable development, enhance economic resilience and build a more inclusive world order. Interacting with Foreign Ministers and Heads of Delegation of BRICS countries who called on Mr Modi in New Delhi, Mr Modi said, BRICS has emerged as an important platform for advancing cooperation among emerging economies and giving voice to the aspirations of the Global South.

The meetings took place on the sidelines of the BRICS Foreign Ministers' meeting which is underway in New Delhi.

Earlier, in his opening remarks at the BRICS Foreign Ministers' meeting, External Affairs Minister Dr S Jaishankar said that peace and security remain central to the global order. He said that the recent conflicts only underline the importance of dialogue and diplomacy. He emphasized that in this complicated and uncertain world discussions must advance sustainable development while upholding principles of equity and common but differentiated responsibilities. He underscored that technological advancements are reshaping the global landscape and it can be leveraged for good governance and inclusive growth. Dr Jaishankar said that there is also a deeply shared interest in strengthening cooperation against terrorism. He stressed that ongoing conflicts, economic uncertainties, and challenges in trade, technology, and climate are shaping the global landscape and there is a growing expectation that BRICS will play a

constructive and stabilizing role in this.

**[S/B- DR S JAISHANKAR]**

Dr Jaishankar also thanked the participating countries for their presence and continued commitment to strengthening cooperation within the BRICS framework. The Minister said that many countries continue to face challenges related to energy, food, fertilizer and health security.

**[S/B- DR S JAISHANKAR]**

Brazilian Foreign Minister Mauro Vieira, Russian Foreign Minister Sergey Lavrov, Iranian Foreign Minister Seyed Abbas Araghchi, Indonesian Foreign Minister Sugiono, Malaysian foreign Minister Dato' Seri Utama Mohamad bin Haji Hasan, Minister of State for Foreign Affairs, UAE Khalifa Shaheen Al Marar and South African Foreign Minister Ronald Lamola, among others are attending the meeting. During the meeting, the Foreign Ministers of BRICS Member Countries will exchange views on global and regional issues of mutual interest.

The theme of the event is Building for Resilience, Innovation, Cooperation and Sustainability. It draws inspiration from Prime Minister Narendra Modi’s Humanity First and People-centric vision for BRICS. Addressing the session themed on BRICS@20: Building for Resilience, Innovation, Cooperation, and sustainability, Dr Jaishankar highlighted that BRICS has expanded its agenda and membership in response to changing global realities, while remaining focused on people-centric development and practical cooperation. The Minister noted that the BRICS’ strength is its independence and diversity, perceived as seeking change and reform, embodiment of multi-polarity, offers de-risking and diversifying options, and values mutual respect and sovereign equality. Dr Jaishankar said, institutions such as the New Development Bank and the Contingent Reserve Arrangement demonstrate BRICS ability to create credible alternatives. He added that the BRICS MSME Connect Portal, the Trade Receivables Discounting System, and partnerships in agriculture and health to deepen Cooperation. The Minister expressed confidence that these efforts will strengthen BRICS in line with the principles of international understanding, solidarity, openness, inclusiveness, full consultation, and consensus.

**CB/SAKLEN/ANUPAM/ANAND/PRIYA/0428**

**SHUKLA MP-I 15.05.2026**

**PRADHAN-NEET MEETING**

A high-level meeting was held at the residence of the Union Education Minister Dharmendra Pradhan yesterday evening to review preparations for the upcoming National Eligibility cum Entrance Test (NEET) examination. During the meeting, detailed discussions were held on various aspects of conducting the NEET examination smoothly and efficiently. The meeting was attended by senior officials including the Secretary of Higher Education, Secretary of School Education, Director General of the National Testing Agency (NTA), Chairperson of CBSE, and Commissioners of Kendriya Vidyalaya Sangathan and Navodaya Vidyalaya Samiti, along with other senior officials.

**CB/SAKLEN/DIPENDRA/0408**

**SHUKLA MP-I 15.05.2026**

**UP WEATHER DEATHS**

In Uttar Pradesh, 111 people have died and 200 injured in the last 36 hours due to rain, storms, and lightning. Chief Minister Yogi Adityanath directed the District Magistrate and relevant officials to immediately conduct a survey on the spot. He also asked them to update the status of compensation every three hours. A report:

**V/C- SUSHIL**

***Gusty winds with speeds of around 100 km per hour caused widespread damage. Many trains including Patna Rajdhani stopped at various stations because of trees falling on tracks and OHE wire damage. The hailstorm, accompanied by rain, has also caused significant crop damage. The high-speed winds ripped apart rooftops, snapped electrical poles, and caused massive power outages. Numerous homes were destroyed, and large trees were uprooted. Many people who took shelter under the tree became victims of the bad weather. The worst-hit areas included Prayagraj, Bhadohi, Mirzapur, Fatehpur, and Varanasi. SUSHIL CHANDRA TIWARI, AAKASHWANI NEWS LUCKNOW***

**CB/SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/0438**

**SHUKLA MP-I**

**15.05.2026**

**GOLD - IMPORT (For 0800/0815 hrs)**

The government has imposed a limit of 100 kg on gold imports under the Advance Authorisation Scheme, which allows jewellery exporters to import raw or input materials at zero duty. In a public notice, the

Directorate General of Foreign Trade (DGFT) said, Advance Authorisation for import of gold shall be issued, subject to a maximum remissible quantity of 100 kilograms.

**(V/C BHANU)**

**The DGFT has mandated a physical inspection of manufacturing facilities for all first-time applicants to verify their operational status and capacity. It added that Any subsequent Advance Authorisation for the import of gold, shall be considered for issuance only upon fulfilment of at least 50 per cent of the export obligation. DGFT further said that the concerned regional authority of the directorate will submit a monthly report to the DGFT containing details regarding the issuance of Advance Authorisation. Earlier, there was no limit on gold imports under the scheme. The Advance Authorisation scheme allows the duty-free import of inputs that are incorporated into an export product. With Akshit Vedyan, Bhanu Pratap Singh, Akashvani News Delhi**

**CB/ANKIT/AKSHIT/0631**

**SHUKLA MP-II 15.05.2026**

**IPL**

In IPL Cricket, Mumbai Indians defeated Punjab Kings by 6 wickets at Himachal Pradesh Cricket Association Stadium in Dharamsala last night. Chasing 201 for victory, Mumbai Indians overhauled the target with 6 wickets in hand and 1 ball to spare. Earlier, put into bat, Punjab Kings scored 200 for 8 in stipulated 20 overs. Unbeaten Tilak Varma contributed brilliant 75 off 33 while Shardul Thakur picked up 4 wickets for Mumbai. Prabhsimran Singh scored highest 57 off 32 for Punjab. Tilak Varma was adjudged player of the match.

Today, Lucknow Super Giants will take on Chennai Super Kings in Lucknow at 7.30 PM.

**CB/NET/TV/0404**